
AP POSTAL H/RMY/101/2018-20
తెలుగు దినపత్రిక
కోస్తా ఎన్‌కౌంటర్

సంపుటి : 3 సంచిక : 214 | బుధవారం, జనవరి 9, 2019 | Contact : 8919754345 | costaencounter@gmail.com | Costaencounterofficial | పేజీలు : 4 | వెల : 3/-
Published from Rajamahendravaram, Circulated in East, West Godavari, Vijayawada, Guntur, Visakhapatnam & Srikakulam



రాజకీయ రిజర్వేషన్లు

- అగ్రవర్ణ పేదలకు కేంద్రం వరాలు
- పది శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తూ బిల్లు
- సుప్రీం కోర్టు లక్ష్మణ రేఖ.. 50 శాతం
- రాజ్యాంగ సవరణకు మోదీ సర్కార్ సై
- అర్హుల నిబంధనలపై భిన్నాభిప్రాయాలు





2019లో మోదీ సర్కార్ సంచలన నిర్ణయం.. 2016 నోట్ల రద్దు నిర్ణయాన్ని మరిపించేలా సార్వత్రిక ఎన్నికల ముందు బిజెపి ప్రయోగించిన అస్త్రం.. ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ బిల్లు పాస్ అయితే.. ఏడు దశాబ్దాల స్వతంత్ర్య భారతావనిలో అగ్ర వర్ణాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు చరిత్రలో లిఖిపోయే చిరస్మరణీయ ఘట్టమే..

కోస్తాఎన్‌కౌంటర్ ప్రత్యేక ప్రతినిధి, రాజమహేంద్రవరం : సార్వత్రిక ఎన్నికలకు సమయం సమీపిస్తున్న వేళ.. రఫేల్ యుద్ధ విమానాల స్కామ్ పేరిట విపక్షాలు ఎదురు దాడి చేస్తున్న విపత్కర పరిణామాల మధ్య.. 2019 కొత్త ఏడాదిలో కేంద్రంలోని మోదీ సర్కార్ చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించింది. దశాబ్ధాలుగా ఉన్న అగ్రవర్ణాలలోని పేదలకు రిజర్వేషన్ల డిమాండ్‌ను నెరవేర్చే దిశగా ధైర్యంగా ముందడుగు వేసింది. ప్రతిపక్షాల దూకుడుకు కళ్ళెం వేసే దిశగా వ్యూహాత్మక ఎత్తుగడకు శ్రీకారం చుట్టింది. 2016 నవంబర్ 8న ప్రధాని మోదీ తీసుకున్న సంచలన నోట్ల రద్దు నిర్ణయాన్ని.. దాని పర్యావసనాలను దేశంలోని ప్రజలు మరిచిపోయేలా ఈ రిజర్వేషన్ల అస్త్రాన్ని మోదీ ప్రయోగించారు. రాహుల్ గాంధీ సారధ్యంలో రాఫెల్ యుద్ధ విమానాల స్కామ్ ఆయుధంతో దాడి చేస్తున్న - మిగతా 2లో..



వారికీ రిజర్వేషన్లు ఇవ్వండి

కోస్తాఎన్‌కౌంటర్, కర్నూలు : వాల్మీకులను ఎస్టీల్లో, కాపులను బీసీల్లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపామని, వెంటనే కేంద్రం వారికీ రిజర్వేషన్లు కల్పించాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్రాన్ని కోరారు. ఎన్నికలు వస్తున్నందువల్లే అగ్రవర్ణాల్లో పేదలకు రిజర్వేషన్ల అంశాన్ని కేంద్ర ప్రభుత్వం తెర పైకి తీసుకొచ్చిందని ఆయన విమర్శించారు. వాల్మీకులకు చేతి వృత్తులు కూడా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. వారి కోసం రూ.100 కోట్లు కేటాయించి త్వరలోనే ఆ నిధులతో ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు. మంగళవారం సీఎం చంద్రబాబు కర్నూలు జిల్లా కోసిగిలో జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో మాట్లాడారు. వాల్మీకి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధపెట్టి చదివించే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.

జగన్ నిర్వాకంతో ఐఏఎస్‌లు జైలుకెళ్లారు

ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయానికి కేంద్రమే బాధ్యత వహించాలని చంద్రబాబు అన్నారు. ఇంకా రూ.85 వేల కోట్లు ఏపీకి ఇవ్వాలని నిపుణుల కమిటీ చెప్పిందని ఆయన గుర్తుచేశారు. రూ.6లక్షల కోట్ల అవినీతి జరిగిందని వైకాపా అధ్యక్షుడు జగన్ అంటున్నారని, రాష్ట్ర బడ్జెటే అంత లేదన్నారు. తమ ప్రభుత్వం పారదర్శకంగా పనులు చేసిందని చెప్పారు. రూ.43వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని జగన్‌పై సీబీఐ ఛార్జి షీట్ వేసిందని ఆయన విమర్శించారు. - మిగతా 2లో..





గ్రామీణ, పట్టణ రహదార్ల అభివృద్ధికి
అత్యధిక ప్రాధాన్యత

మంత్రి యనమల

కోస్తా ఎన్‌కౌంటర్, కాకినాడ : ప్రగతి సోపానాలుగా నిలిచే గ్రామీణ, పట్టణ రహదార్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. మంగళవారం ఉదయం కాకినాడ రూరాల నియోజక వర్గం , సర్పవరం గ్రామంలో భావనారాయణ స్వామి గుడి సమీపంలో కె.ఎ.ఎన్.ఎఫ్ రోడ్డు - వయా మాధవపట్నం - రామేశ్వరం రహదారిలో - మిగతా 2లో..

ఆత్మాభిమానం పదాన్ని బాబు తన డిక్షనరీ నుంచి తొలగించాలి

కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం ప్రతినిధి : ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ఆత్మాభిమానం అని చెబుతున్నారని వెంటనే తన డిక్షనరీ నుంచి ఆ పదాన్ని తొలగించాలని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు.మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోము వీర్రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఘాటు విమర్శలు చేసారు. దివంగత నేత ఎన్టీఆర్ మీద గతంలో పోటీ చేసి ఓడిపోయి కాళ్ళు పట్టుకుని.. లక్ష్మిపార్వతిని చేర్చి కుటుంబానికి దూరం చేసి ఎన్టీఆర్‌ను పడగొట్టిన బాబు ఆత్మాభిమానం గురించి మాట్లాడడమేమిటని ప్రశ్నించారు.ఇంత చేసి ఇప్పుడు తాత గారి ఆశయం నెరవేర్చడానికి అబ్బాయి వస్తున్నాడంటూ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.బతికుండగా ఎన్టీఆర్‌ను చంపి ఇప్పుడు సినిమా తీస్తున్నారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ చంక ఎక్కి..సోనియాను ఇటలీతో పోల్చి..రాహుల్ రాష్ట్రానికి వస్తుంటే బతుకున్నామో లేదో చూడ్డానికా అని ప్రశ్నించిన విషయం మరిచిపోయారన్నారు. తెలుగు వారి గౌరవాన్ని ఎన్టీఆర్ పెంచితే, - మిగతా 2లో..



- రిజర్వేషన్ల ఆమోదం ఒక న్యాయమైన పరిష్కారం
- డబుల్ ధమాకా అవినీతికి లోకేష్ నాయకుడు
- బిజేపి కార్యకర్తలను తక్కువ అంచనా వేయద్దు
- ప్రతిపక్షాన్ని విమర్శించడం మాని బాబు మోదీ జపం చేస్తున్నారు
- బతికున్న ఎన్టీఆర్‌ను చంపి ఇప్పుడు సినిమా తీస్తున్నారు
- ఎమ్మెల్సీ సోము వీర్రాజు



మావోయిస్టుల సానుభూతిపరులు లొంగుబాటు
- జనజీవన స్రవంతిలో తొమ్మిది మంది మిలీషియా సభ్యులు



కోస్తా ఎన్ కౌంటర్, సర్పవరం : మావోయిస్టుల చర్యలతో విరక్తి చెందిన తొమ్మిది మంది లొంగిపోయినట్లు జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ విశాల్ గున్నీ తెలిపారు. మంగళవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చింతూరు పోలీస్టేషన్ పరిధిలో ఉన్న మిలీషియా సభ్యులు పోలీసులు వారిపట్ల చూపుతున్న ఆప్యాయతలు పట్ల ఆకర్షితులై మావోయిస్టులకు సహకరిస్తున్న మిలీషియా సభ్యులు స్వచ్ఛందంగా పోలీసులకు లొంగిపోవడం అభినందనీయమన్నారు . దీనికి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న పోలీసు అధికారులు కృషి ఫలితంగానే మావోయిస్టుల సానుభూతి పరుల లొంగుబాటుకు కారణమవుతున్నాయన్నారు. వారిలో ఇద్దరు దళ సభ్యులు, ఒక్కరు మిలీషియా దళ కమాండర్, ఆరుగురు మిలీషియా - మిగతా 2లో..

సార్వత్రిక సమ్మె విజయవంతం

కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం ప్రతినిధి/రావులపాలెం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. మంగళవారం, బుధవారాలు రెండు రోజుల పాటు ఈ సమ్మెకు దేశంలోని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. దీనిలో భాగంగా మంగళవారం నుంచి విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ, కాంగ్రెస్ సహా పలు రాజకీయ పార్టీల కార్మిక సంఘాలు ఈ సమ్మెలో పాల్గొన్నాయి. సమ్మె కారణంగా రాష్ట్రంలోని బ్యాంకులు, టెలికం, ఎలక్ట్రిసిటీ సహా అనేక ప్రభుత్వ రంగ సంస్థల్లోని కార్మికుల నిరసన చేపట్టడంతో ఆ



కార్యాలయాలన్ని వెలవెలబోయాయి. న్యాయబద్ధంగా కార్మికులకు 50శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని తదితర డిమాండ్లను నెరవేర్చాలని ఆందోళన బాట పట్టారు.

రావులపాలెంలో..

మంగళవారం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలని దేశవ్యాప్తంగా ఉన్న 14 ట్రేడ్ యూనియన్లు స్వతంత్ర ఫెడరేషన్లు ఈనెల - మిగతా 2లో..





వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం
- మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పర్యటన

కోస్తా ఎన్ కౌంటర్ , రంపచోడవరం ప్రతినిధి : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మంగళవారం తూర్పు ఏజన్సీ రంపచోడవరంలో పర్యటించారు. పందిరిమామిడిలోని వైయస్ ఆర్ ఉధ్యానవన కేంద్రంలో అరవై ఏడు లక్షల రూపాయలతో నిర్మించిన తాటి - మిగతా 2లో..

మావోయిస్టుల సానుభూతిపరులు లొంగుబాటు

సభ్యులు ఉన్నారని తెలిపారు. దిర్ధి జోగయ్య అలియాస్ పెరమయ్య 2015లో శబరి ఎల్ వో ఎస్ సభ్యునిగా పనిచేస్తూ హరి భూషణ్ అలియాస్ లక్మ దాదాకు గార్డ్ గా పని చేసేవాడు ఇతను 303 తుపాకీ ని ఉపయోగిస్తూ దళంలోని చురుకైన పాత్ర నిర్వహించారు. 2016లో భోటెమ్ ఎన్కౌంటర్లో పాల్గొన్నారన్నారు. 2018లో దువ్వల అలియాస్ రఘు అనే వ్యక్తిని చంపినట్లు అలాగే అదే సంవత్సరం ఇరపా లక్ష్మణరావు అలియాస్ భరత్ ను హత్య చేసినారు. మడకం జోగయ్య అలియాస్ రఘు 2015 నుండి 2017 వరకు శబరి ఎల్ ఓ సి నందు దళ సభ్యునిగా పని చేశారన్నారు. రక్షణ దళాలు పై దాడి చేయడానికి 12సార్లు ల్యాండ్ మెన్స్ పాతినట్లు తెలిపారు. సోడే ముత్తయ్య హత్యలు పాల్గొన్నాడు. మరో ముగ్గురు ను హత్య చేసినట్లు తెలిపారు. దిర్ధి సోమయ్య 2015 వ సంవత్సరం నుండి 2017 వరకు శబరీ ఏరియాలో మిలీషియా సభ్యులుగా పనిచేస్తూ మడకం బుచ్చయ్య మరియు పాస్టర్ ఇతను చంపినట్లు కేసులు నమోదయ్యాయన్నారు . ప్రధాన రహదారిపై మిలీషియా సభ్యులతో కలిసి కరపత్రాలను వేసేవాడిని ఎస్పీ విశాల్ గున్నితెలిపారు. అలాగే కుంజ బండి, ముచ్చిక మల్లి, ముచ్చిక ఉంగయ్య , షోడి ఇడమయ్యా, మడకం దిలీప్, వంజం పండు, లొంగిపోయిన వారిలో ఉన్నారని తెలిపారు. వీరందరూ మావోయిస్టుల చర్యలకు విరక్తి చెంది జనజీవన స్రవంతిలో కలిసి జీవించుటకు నిర్ణయించుకుని పోలీసుల ఎదుట లొంగి పోయారన్నారు. ఎస్పి విశాల్ గున్నీ చింతూరు ఓ ఎస్ డి అమిత్ బర్ధర్, దిలీప్ కిరణ్, కే దుర్గాప్రసాద్ ,పి శ్రీనివాస్ కుమార్ పోలీస్ సిబ్బందిని అభినందించారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



కోస్తా ఎన్ కౌంటర్, జంగారెడ్డిగూడెం రూరల్ : రాష్ట్ర అభివృద్ధి అనుభవ మున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమని జడ్పిటిసి రామచంద్రరావు అన్నారు. దేవులపల్లి పంచాయితీ లోని జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు శాఖల స్టాల్స్ సందర్శించారు.ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతం నిర్వహించి పౌష్టికాహారాన్ని అందచేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. అలాగే అధికారులతోనూ,ప్రజలతోనూ ఎంపీడీవో శ్రీదేవి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డి ఆర్ డి ఏ పిడి శ్రీనివాస్ మాట్లాడుతూ రాషన్ కార్డులు టాయిలెట్స్ ఇళ్ల స్థలాలు సంబంధించి ఈ నెల ఆఖరికి అల్లా వీటికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని పిడి అన్నారు ఈ కార్యక్రమంలో జి నాగేశ్వరావు పాతూరి రామచంద్రరావు ఎంపిటిసి వీర మాల రమాదేవి సింహాద్రి రవి మండల అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కట్టు ముద్దుల వారి గూడెం లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం పి టి సి బాపిరాజు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను ఎన్నో ప్రవేశపెట్టారని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇళ్ల స్థలాలు ఇల్లు చంద్రన్న బీమా ఎస్సీ కార్పొరేషన్ బీసీ కార్పొరేషన్ అలా చెప్పుకుంటూ పోతే మరి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు ఈ జన్మ భూమి లో విద్యార్థుల తోటి డాన్స్ ప్రదర్శన కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సత్యనారాయణ రామకృష్ణ సూరిబాబు టిడిపి నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదు



కోస్తా ఎన్ కౌంటర్, భీమవరం : వచ్చే ఎన్నికల్లో ఉద్యోగ, కార్మిక ఆగ్రహానికి మోడిప్రభుత్వం గురికాక తప్పదని సిపిఐయం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం హెచ్చరించారు మంగళవారం నాడు దేశవ్యాపిత సార్వత్రికసమ్మె సందర్భంగా స్థానిక సిఐటియు ఆఫీసు వద్ద సిఐటియు, ఎఐటియుసి నాయకులు బి.వాసుదేవరావు, చెల్లబోయినరంగారావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది ఈ సందర్భంగా సీతారాం మాట్లాడారు మోడి ప్రభుత్వం నాలుగున్నర ఏళ్ళపరిపాలన ఉద్యోగ,కార్మిక వ్యతిరేకవిధానాలు అవలంబిస్తు కార్పొరేట్ శక్తులకు మేలుచేసే చర్యలుచేపట్టారని విమర్శించారు నోట్లరద్దు,జిఎస్టి మోడి ప్రభుత్వ నిర్ణయాల ప్రజలపై భారాలువేశారన్నారు ,లాభాలు వచ్చేప్రభుత్వ సంస్థలను ప్రైవేటీ శక్తులకు అప్పచెప్పుతున్నారన్నారు మోడి చంద్రబాబు నాలుగు సంవత్సరాలు కాపురంచేసి ఉద్యోగ,కార్మికులకు తీవ్రంగా నష్టంచేసే విధంగా చట్టాలు మార్పుచేసారని విమర్శించారు ప్రత్యేకహోదాకోసం పోరాడిన వారిపై కేసులు పెట్టినఘనత చంద్రబాబుదన్నారు 2019 రానున్న ఎన్నికల్లో మోడి,చంద్రబాబు,జగన్ నూ ఓడించాలని పిలుపునిచ్చారు ఇప్పటికైనా ఉద్యగ,కార్మిక ఆలోశించి నిరంతరం మీకోసం పనిచేస్తున్న వామపక్షాలను బలపరచాలని కోరారు. ఈ సభలో వివిధ యూనియన్ నాయకులు పి.నాగేశ్వరరావు, బి.వి.వర్మ,కె సత్యనారాయణ, కె.మల్లేశ్వరరావు, జె.దుర్గాప్రసాదు, ఎన్.రాజు, జి.ఆశీర్వాదం కె.వెంకటేశ్వరరావు సిహెచ్ మహలక్ష్మి, బి,వరలక్ష్మి,బి.విజయలక్ష్మి.ఎం.సితారాంప్రసాదు.ఎం.వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామశాల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ నిరసన

కోస్తాఎన్ కౌంటర్, భీమవరం : భీమవరం పట్టణంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పంచారామ క్షేత్రం ఎదురుగా ఉన్న సోమ గుండం చెరువు గట్టుపై భీమవరం పురపాలక సంఘం వారు నిర్మాణం తలపెట్టిన వ్యాయామశాల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం సాయంత్రం భక్తజనం స్థానిక జనం నిరసన చేపట్టారు ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ పంచారామ క్షేత్రానికి మన ఆంధ్ర రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా కార్తీకమాస నెలలో మహా శివరాత్రి పర్వదినాన తెప్పోత్సవానికి తిలకించడానికి వేలాది మంది జనం రావటంతో చుట్టూ భక్తులు వేలాది మంది తరలి వస్తూ ఉంటారు ఇప్పటికే సరైన ఖాళీ ప్రదేశం లేక ఇబ్బందులు పడే భక్తులు సోమ గుండము ప్రాంతమ నందు విశ్రాంతి తీసుకునే విధంగా ఉండే ప్రదేశాన్ని వ్యాయామశాల పేరుతో భక్తుల మనోభావాలు దెబ్బతీసే టు గా నిర్మిస్తున్నారని అన్నారు ఇప్పటికే స్వామి గుండం చెరువు చేపల వ్యాపారం పేరిట అపవిత్రం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు మున్సిపల్ చైర్మన్ కొటికలపూడి గోవింద బాబు మున్సిపల్ కమిషనర్ నాగ నరసింహారావు స్థానిక ఎమ్మార్వో కార్యాలయము నందు డిప్యూటీ తాసిల్దారు బాపూజీకి భక్తులు స్థానికులు ర్యాలీగా వెళ్లి వినతి పత్రాలు అందించారు పంచారామ క్షేత్రం ముందు వ్యాయామశాల పెట్టరాదు అని సోమగుండం పవిత్రం కాపాడాలని అర్ధనాదాలు చేశారు ఈ కార్యక్రమంలో నాయ గోపాలకృష్ణ నందమూరి సూరకర్ వీర హరినాద్ బాబు నందమూరి బ్రహ్మజీ కాశీ రామకృష్ణ అర్చకులు రాంబాబు మా రోజు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

రాజకీయ రిజర్వేషన్లు

కాంగ్రెస్ పార్టీని, ఇతర విపక్షాలను కట్టడి చేసేందుకు కమల నాథులు భారీ ఎత్తుగడనే ప్రయోగించారు. అగ్రవర్ణ పేదలకు విద్యా ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు దేశంలో అన్ని వర్గాలను ఆలోచింప చేస్తోంది. దళిత, గిరిజన, బలహీన వర్గాల రిజర్వేషన్లకు దెబ్బ తగలకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించే సాహసం ప్రతి పక్షాలకు లేకుండా పోయింది. మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పూర్తి స్థాయిలో అమలులోకి వస్తే దేశ వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణ, కాపు, మరాఠాలు, రాజ్‌పుత్, జాట్, భూమిహార్ తదితర కులాల్లోని పేదలకు లబ్ధి చేకూరే అవకాశాలున్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం కాపుల రిజర్వేషన్ల కోసం సాగిస్తున్న ఉద్యమానికి కేంద్రం ప్రకటించిన బిల్లులో న్యాయం జరిగే అవకాశం ఏర్పడింది. ఇటీవల కాలంలో మహారాష్ట్రలోని మరాఠాలు, జాట్‌లు రిజర్వేషన్ల కోసం తీవ్ర స్థాయిలో ఆందోళనలు నిర్వహించిన సంగతి తెలిసిందే. వీరికి ఈ 10 శాతం రిజర్వేషన్ల కోటా ద్వారా మేలు జరుగుతుందని భావిస్తున్నారు. మొత్తానికి కేంద్రంలోని బిజెపి వేసిన రిజర్వేషన్ల ఎత్తుగడ సార్వత్రిక ఎన్నికల ముందు ఆయా రాష్ట్రాల్లో కమల వికాసానికి దోహద పడుతుందని మోదీ సర్కార్ ఆశిస్తోంది.

నిబంధనలపై తకరారు :

కేంద్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంపై దేశవ్యాప్తంగా వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. ముఖ్యంగా బిజెపి పై తీవ్ర స్థాయిలో విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా మోసం చేసారన్న భావన ఇక్కడి ప్రజల్లో నాటుకుపోయేలా చేయడంలో టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు సఫలమయ్యాయనే చెప్పాలి. విభజన చట్టాన్ని అస్తవ్యస్తంగా తయారు చేసిన కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని వైసిపి, జనసేనలు.. పొత్తు చెడిన తరువాత చేదుగా మారిన బిజెపిని టార్గెట్ చేసుకుని తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాన్ని రసవత్తరంగా మార్చేసాయి. ఇక తెలంగాణాలో కూడా బిజెపికి గట్టి ఎదురు దెబ్బే తగిలింది. అక్కడ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దిమ్మ తిరిగిపోయే ఫలితాన్ని ఆ పార్టీ అందుకుంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగబోయే సార్వత్రిక, సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపిలకు మరోసారి గట్టి గుణపాఠమే నేర్పించడానికి ఓటర్లు ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. గత ఏడాది దేశవ్యాప్తంగా జరిగిన కొన్ని ఎన్నికల్లో బిజెపికి బావురమనేలా ఓటర్లు తీర్పునిచ్చారు. ఈ నేపథ్యంలో రాబోయే సార్వత్రిక ఎన్నికలు మోదీ ప్రభుత్వానికి పరీక్షగా మారాయి. అత్యధిక రాష్ట్రాల్లో అధికారాన్ని చేజిక్కించుకున్నామని ప్రచారం చేసుకుంటున్న బిజెపి నాయకులకు సార్వత్రిక ఎన్నికలు గుబులు రేపుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకునే అగ్రవర్ణాల పేదలకు 10 శాతం రిజర్వేషన్ల కోటా ప్రకటించినట్లు కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు మండిపడతున్నాయి. రాజ్యాంగాన్ని అనుసరించి 50 శాతం రిజర్వేషన్లు మించరాదని సుప్రీం కోర్టు ఉద్ఘాటించింది. దీన్ని సైతం మార్చేలా.. రాజ్యాంగ సవరణకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కసరత్తు చేయడం గమనార్హం. ప్రస్తుతానికి ఈ బిల్లు రాబోయే నాలుగు నెలల్లో ఆమోదం పొందే అవకాశమైతే కనిపించడం లేదు. ఎందుకంటే లోక్ సభతో పాటు పెద్దల సభ అయిన రాజ్యసభ కూడా ఈ బిల్లుకు అమోదం ప్రకటించాలి. అయితే మోదీ ప్రభుత్వం పేర్కొన్న నిబంధనల్లో సవరణలను డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సహా విపక్షాలు బిల్లు చట్టంగా మారకుండా ఉండే ఎత్తుగడలు వేయవచ్చు.

ఓట్లు రాల్చేనా?

కేంద్రంలోని బిజెపి తీసుకున్న నిర్ణయం ఆ పార్టీకి ఓట్లు ఎంత వరకు రాలుస్తుందో మరి కొన్ని నెలల్లో తేలిపోనుంది. జాతీయ స్థాయిలో ప్రధాన రాజకీయ పక్షాలను ఇరకాటంలోపెడుతూ బిజెపి తీసుకున్న నిర్ణయం..దేశంలోని అగ్రవర్ణ పేదలందరినీ సంతోషంలో ముంచెత్తుతోంది. భవిష్యత్తులో తమ పిల్లలు విద్యా, ఉద్యోగ అవకాశాలను రిజర్వేషన్ల ద్వారా అందిపుచ్చుకునే అవకాశాలు ఉన్నాయని చాలా మంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరి వీరిలో ఎంతమంది బిజెపికి ఓటు వేస్తారో వేచి చూడాలి. దళిత,బడుగు, బలహీన వర్గాల ఓట్లు ఎక్కువ శాతం బిజెపికి దూరంగా ఉన్నాయన్న వాదన ఉండడంతో ఆ రిజర్వేషన్లను ముట్టుకోకుండానే అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారిని కూడా తమవైపు తిప్పుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయని బిజెపి నేతలు చెబుతున్నారు. మరి వీరి ఆశలు..ఎంత మేరకు ఓట్ల రూపంలో సఫలమవుతాయో కాలమే సమాధానం చెప్పాలి.

గ్రామీణ, పట్టణ రహదార్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత

గాడేరు డ్రెయిన్ పై 3 కోట్ల 90 లక్షల నిధులతో ఆర్ అండ్‌బి శాఖ ద్వారా నూతనంగా నిర్మించిన నాలుగు వరుసల ఎన్‌టిఆర్ వారధిని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు ప్రారంభించి, వంతెన ముఖద్వారంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు భారీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు లేని సమాజ సాధనే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర సత్వరాభివృద్ధికి దోహదం చేసే రహదారి కనెక్టీవిటీ వ్యవస్థ విస్తరణకు, పెద్ద ఎత్తున గ్రామీణ, పట్టన రహదార్ల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తున్నామని తెలియజేశారు. 3 కోట్ల 90 లక్షల నిధులతో నాలుగు లేన్లతో నిర్మించిన నూతన వంతెన ద్వారా కాకినాడ నగరానికి రహదారి అనుసంధానం పెరగడంతో బాటు మాధవపట్నం, సర్పవరం ప్రాంతంలో ఏర్పాటైన ఐటి, ఆటోమెబైళ్ల పార్కులు, ఉత్పాదక పరిశ్రమలు మరింత విస్తరించేందుకు దోహదం కాగలదన్నారు. వంతెన నిర్మాణానికి నిధుల సాధనకు, నిర్మాణం నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, సత్యన్నారాయణ మూర్తి దంపతులు చేసిన కృషిని మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. వేకువ జాము నుండే ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి సేవలు అందిస్తూ ఎమ్మెల్యే దంపతులు నియోజక వర్గ ప్రజలకు ఏప్పటికీ ప్రీతిపాత్రంగా నిలిచి ఉంటారన్నారు. జీవకళ ఉట్టిపడే భారీ ఎన్‌టిఆర్ విగ్రహాన్ని వంతెన ముఖద్వారంలో ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, పేదల పాలిట పెన్నిదిగా నిలిచిన ఆమహనీయుడు ప్రజలకు సదా స్ఫూర్తినిస్తారని తెలిపారు. బడుగు వర్గాల ఆశాజ్యోతులు జ్యోతీరావు ఫూలే, డా.బి.ఆర్.అంబేద్కర్, జగ్జీవనరామ్, సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లని చాటిన ఎన్‌టిఆర్‌ల ఆశయాల బాటలోనే తమ ప్రభుత్వం పయనిస్తోందన్నారు. బిసిలకు, మహిళలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లకు నాంది పలికింది స్వర్గీయ నందమూరి తారక రామారావే నని ఆయన తెలియజేశారు. ఓబిసిలకు 10 శాతం రిజర్వేషన్ల కల్పనకు మోడీ ప్రభుత్వం చేసిన ప్రకటనను తమ పార్టీ స్వాగతిస్తోందని, అయితే దాన్ని ఎన్నికల నేపద్యంలో రాజకీయ దురుద్దేశాలతో కాకుండా, అడ్డంకులు లేకుండా చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ అభివృద్ధి అధికారి యం.జ్యోతి, ఆర్ అండ్ బి ఎస్‌ఈ పి.డి.విజయకుమార్, ఇంజనీర్లు కె.జె.ప్రకాశరావు, రాఘవరావు, గోవిందమోహన్, పిల్లి సత్యన్నారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్సీ బొడ్డు భాస్కర రామారావు, కాకినాడ రూరల్, ఎంపిపి పుల్ల సుధా చందు, జడ్‌పిటిసి కాకరపల్లి సత్యవతి చలపతిరావు, జడ్‌పి కో ఆప్షన్ సభ్యులు మట్టా ప్రకాష్ గౌడ్, సంపర ఎఎంసి చైర్మన్ కర్రి వెంకట్రాజు, ఎంపిటిసిలు శీలం నాగేశ్వరరావు, కట్టా గోపాల్, కాళా శ్రీనివాస్, యంపిడిఓ సుభాషిణి, తహశిల్దారు సుబ్రమణ్యం, నిర్మాణ సంస్థ తిరుమల కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం





8 9 తేదీలలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఇచ్చిన పిలుపుమేరకు రావులపాలెంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నాడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరిగింది. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద నుండి కార్మిక సంఘాలు అయిన సిఐటియు, ఎఐటియుసి ,యునైటెడ్, ఆర్టిసి, ఎంప్లాయిస్ యూనియన్, భవన నిర్మాణ, అంగన్వాడి, ఆశ, మిడ్ డే మిల్, వి ఐ ఓ, లు కొబ్బరి వలపు దింపు, ట్రాన్స్పోర్ట్ యూనియన్ లకు చెందిన ఆటో, లారీ ,కారు, కృషి టాక్టర్స్ ,హైయర్ బస్ యూనియన్లకు చెందిన కార్మికులు కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారిని దిగ్బంధనం చేసి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఆలిండియా ఉపాధ్యక్షురాలు జి బేబీ రాణి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలుపరచాలని ,కేంద్ర ప్రభుత్వ స్కీముల్లో పని చేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు .సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధుల దుర్వినియోగాన్ని ఆపాలని రోడ్డు రవాణా చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని ఆటో, అమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో పలు వురు యూనియన్ నాయకులుతదితరులు పాల్గొన్నారు. ఏఐటీయూసీ నాయకులు కే రామిరెడ్డి మాట్లాడుతూ నిత్యావసర ధరలు తగ్గించాలని, కార్మిక చట్టాల సవరణ ఆపాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం వద్ద కార్మిక సమస్యలపై కార్యాలయ సూపరింటెండెంట్ డి భారతి కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కే ప్రేమ్ కుమార్, సిపిఐ నాయకులు కొండ దుర్గారావు ,ఎంప్లాయిస్ యూనియన్ వివిల్ నారాయణ ,యునైటెడ్ యూనియన్ జి .శ్రీనివాస్, అంగన్వాడి యూనియన్ వెంకటలక్ష్మి ,ఆశా వర్కర్స్ యూనియన్ దుర్గా ,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ వీరబాబు గణేష్,హైయర్ బస్ యూనియన్ ఆర్ సత్తిరాజు, ఆటో యూనియన్ మసీన్, ఇసుక ర్యాంపు యూనియన్ బసివిరెడ్డి , కొబ్బరి వలపు యూనియన్ టీ. నాగేశ్వరరావు, కంద జట్టు యూనియన్ శ్రీనివాస్, కాంక్రీట్ పోత యూనియన్ లెనిన్ బాబు, వందలాది కార్మికులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం

ఉత్పతుల తయారీ యూనిట్‌ను, కోటి ముప్పై లక్షల రూపాయలతో నిర్మించిన ఉద్యాన వన కార్యాలయం, ప్రయోగశాల, కోటి యాభై లక్షల రూపాయల తో నిర్మించిన కృషి విజ్ఞాన కేంద్రం కార్యాలయ భవనాలను రంపచోడవరం ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్‌లతో కలిసి ప్రారంభించారు. తాటి చెట్టు నుండి తయారు చేసిన ఎనర్జి డ్రింకు నీరా ను మంత్రి తాగారు. బెల్లం రుచి చూశారు. అనంతరం జరిగిన మీడియా సమావేశం లో మంత్రి మాట్లాడుతూ దేశంలోనే మొట్ట మొదటి సారిగా తాటి ఉత్పత్తుల యూనిట్ ను రంపచోడవరంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ యూనిట్‌లో తాటి చెట్టు నుండి ఎనర్జి డ్రింక్, తాటి బెల్లం, పంచదార , స్వీట్స్ తదితర ఆహార ఉత్పత్తులు తయారు చేయటం జరుగుతుందన్నారు. వ్యవసాయానికి అధిక ప్రాదాన్యం కల్పించటంలో చంద్రబాబు ప్రభుత్వం ముందుందన్నారు. ఇప్పటి వరకు 17000 కోట్లు వ్యవసాయ రంగంలో ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. అనంతరం వైయస్ ఆర్ ఉద్యానవన కేంద్రం వైస్ చాన్స్ లర్ చిరంజీవి మాట్లాడుతూ రైతులు లాభ పడే విదం గా తక్కువ పెట్టుబడి తో ఎక్కువ దిగుబడి సాదించేలన్న లక్ష్యం తో ముందుకెలుతున్నామన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల లో 15.5 శాతం వ ృద్ధి రేటు సాదించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్యేల్యే లు శీతంశెట్టి వెంకటేశ్వర్రావు , బాబు రమేష్ , తెదేపా మండల అద్యక్షులు అడబాల బాపిరాజు , మాగాపు బాబురావు , ఏరియా ఆసుపత్రి అబివ ృద్ధి కమిటి చైర్మన్ రమణ , సీతపల్లి బాపనమ్మతల్లి దేవస్ధానం చైర్మన్ పండా చెల్లన్నదొర , యమ్ పిటిసి కారం శేషాయమ్మ , ఆత్మ చైర్మన్ రామాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

వారికీ రిజర్వేషన్లు ఇవ్వండి

తమ ప్రభుత్వ హయాంలో అవినీతిని సాంకేతికత ద్వారా తగ్గించామని, అవినీతి రహిత సమాజం రావాలనేది తన ఆలోచనంటూ చెప్పారు. జగన్ నిర్వాకం వల్ల పలువురు పారిశ్రామికవేత్తలు, ఐఏఎస్‌లు జైలుకు వెళ్లారని మండిపడ్డారు. పూర్తిగా బురదలో కూరుకున్న జగన్ తనపై బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు. మోదీ అవినీతి చేస్తే మాట్లాడరని, రాష్ట్రంలోని ప్రాజెక్టులకు మాత్రం అడ్డుపడతారని చంద్రబాబు విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణపనులు పాత ధరలకే చేయిస్తుంటే అవినీతి జరిగిందంటున్నారని.. తాను అవినీతిపరుల పట్ల కఠినంగా ఉంటానని, వదిలిపెట్టబోనని సీఎం చెప్పారు. మోదీ, కేసీఆర్, జగన్ ఆడుతున్న నాటకాలు ఇకపై చెల్లవన్నారు. మోదీకి అధికారం ఇస్తే దేశాన్ని భ్రష్టుపట్టించారని ధ్వజమెత్తారు. అభివ ృద్ధిపై ఆలోచించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఆదాయం లేకపోయినా అభివృద్ధిలో ముందుకుపోయామని, దగాకోరు నాయకులకు రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఆత్మాభిమానం పదాన్ని బాబు తన డిక్షనరీ నుంచి తొలగించాలి

తాము ప్రత్యేక హోదా ఇవ్వాలని పట్టుబడితే అబద్దాల కాంగ్రెస్‌తో జతకట్టడాన్ని ఎన్టీఆర్ బతికుంటే ఏవిధంగా అర్థం చేసుకునే వారని ప్రశ్నించారు. లోకేష్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయన్నారు. గ్రామాల్లో రోడ్లు వేసేందుకు కేంద్రం రూ. 40వేల కోట్లు ఇస్తే కమిషన్లు దండుకుని అవినీతికి పాల్పడలేదా అని ప్రశ్నించారు. లోకేష్ అవినీతికి ప్రతిరూపమని..గ్రామాల్లో చెరువులు తవ్వి మట్టి అమ్ముకున్నారని ఆరోపించారు. చంద్రబాబు కన్నా కొంత భయం ఉందేమో కానీ లోకేష్‌కు లేదని..రాష్ట్రంలో అక్రమ ఇసుక అమ్మకాలకు సంబంధించి నిత్యం ప్యాకెట్లు లోకేష్ చేరతాయన్నారు. డబుల్ ధమాకా అవినీతికి లోకేష్ నాయకుడని విమర్శించారు. బిజెపి కార్యకర్తలను తక్కువ అంచనా వేయద్దన్నారు. ముఖ్యమంత్రి మహిళలకు , సెక్రెటరియేట్‌లో నాయిబ్రాహ్మణులకు వేలు చూపించి రౌడీలా బెదిరించారన్నారు.చంద్రబాబు రాష్ట్రంలో ఎక్కడ సభలు పెట్టినా బిజెపి నాయకులను అరెస్ట్ చేసి కేసులు పెడుతున్నారన్నారు. అధికార వ్యవస్థను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాలపై కేసులు పెడుతున్నారన్నారు. గతంలో మోదీ శ్రీనగర్‌లో పాకిస్తాన్ జెండా ఎగరనీయకుండా జాతీయ జెండా ఎగరవేసేందుకు వెళ్ళి అరెస్ట్ అయ్యారని..బాబుకు అలా చేయగలిగే దమ్ముందా అని ప్రశ్నించారు.బిజెపికి ఓటమి భయం లేదని,ఆత్మాభిమానం కలిగినపార్టీ అని వివరించారు.అబద్దాలు ఆడడంలో బాబుకు గిన్నీసు రికార్డు ఇవ్వాలన్నారు. కమలం బురదలో పుట్టి సరస్సుకే అందం తీసుకువస్తుందన్నారు.చంద్రబాబు రాష్ట్రంలో ప్రతిపక్షాలపై విమర్శలు మాని..మోదీ జపం చేస్తున్నారన్నారు. సోమవారం మోదీ కేంద్ర కేబినెట్ సమావేశంలో తీసుకున్న అగ్రవర్ణాల రిజర్వేషన్ నిర్ణయం ఆమోదించడం అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. అనేక సంవత్సరాలుగా పేదరికంలో మగ్గుతున్న అగ్రవర్ణాల ప్రజల సమస్య తీరుతుందన్నారు. దీనికి అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. దీనికి కాంగ్రెస్ మద్దతు పలకడం శుభసూచకమన్నారు. దీనిపై కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయం చేస్తున్నాయన్నారు. నాలుగున్నరేళ్ళ తర్వాత ఎందుకు చేస్తున్నారని.. ఇది ప్రజల కాంక్షని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దీనిపై ఉద్యమాలు జరుగుతున్నాయన్నారు. ఈ రిజర్వేషన్‌ను స్పష్టమైన, ఆర్థిక పరమైన నిబంధనలతో ఏర్పాటు చేసామన్నారు. ఇప్పుడు అమలులో ఉన్న రిజర్వేషన్లలో కలెక్టర్ కుమారుడుకి కూడా రిజర్వేషన్ వర్తిస్తోందని..నిజమైన పేదలు పూర్తిగా రిజర్వేషన్లు పొందలేకపోతున్నారని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సత్తి మూలారెడ్డి, వెంకట మహేష్ కృష్ణ, అర్బన్ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, ప్రధాన కార్యదర్శి అడబాల రామకృష్ణ, మీడియా సెల్ కన్వీనర్ వీరా వీరాంజనేయులు, చంద్రశేఖర్, బేతిరెడ్డి ఆదిత్య, నందివాడ సత్యనారాయణ, పిల్లి వెంకటరమణ, గీతా విజయలక్ష్మి, తంగేటి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర చాలా కీలకమైంది
-డిసిహెచ్ టి రమేష్ కిషోర్



కోస్తాఎన్‌కౌంటర్, రాజ మహేంద్రవరం సిటీ : ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ వారి 2019 క్యాలెండర్‌ను తూర్పు గోదావరి జిల్లా వైద్య సేవల సమన్వయాధి కారి, డాక్టర్ టి. రమేష్ కిషోర్ రాజమహేంద్రవరంజిల్లా ఆసుపత్రిలో మంగళ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ల్యాబ్ టెక్నీషియన్‌లను ఉద్దేశించి మాట్లాడుతూ రోగ నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర చాలా కీలకమైనదన్నారు. పనిభారం ఎక్కువైనా, విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తున్నందుకు అభినందించారు. ఏపీ మెడికల్ ల్యాబ్ టెక్నీ షియన్ అసోసియేషన్‌రాష్ట్ర ఉపాధ్యక్షులు వాడ ఆశీర్వాదం మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్‌లు కీలక పాత్ర పోషిస్తూ చాలా బాధ్యతతోకూడిన విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. వీరికి ప్రభుత్వం నుండి రిస్క్ అలవెన్స్ మంజూరు చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా ఎస్సి రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షులు పి.రవి కుమార్, ల్యాబ్ టెక్నీషియన్లు లలిత కుమారి, నాగేశ్వరరావు, వల్లి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు ఇన్వర్టర్ వితరణ



కోస్తా ఎన్ కౌంటర్, ఏలేశ్వరం : ఏలే శ్వరంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఇన్వెర్టర్ అందచేశారు. మండలంలోని లింగపర్తి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఎస్ జి. వి సుబ్బరాజు సుమారు రూ. 25వేలు విలువ చేసే ఇన్వెర్టర్ ను కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకులుకు అందచేశారు. ఈసందర్భంగా అధ్యాపకులు ప్రయాగ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యుత్ అంతరాయం లేకుండా ఇన్వెర్టర్ ను సమకూర్చడం చాలా సంతోసమన్నారు. అధ్యా పకులు, విద్యార్థులు సుబ్బరాజును శాలువా కప్పి, పుష్ప గుచ్చెమ్ అందచేసి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో తేజోమూర్తి కోటేశ్వరరావు, గోపాలకృష్ణ, నూకరాజు, శ్రీనుబాబు, సరిత, రాజశేఖర్, భారతి, సూర్య భాస్కరరావు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జన్మభూమితో సమస్యల పరిష్కారం



కోస్తా ఎన్ కౌంటర్, జగ్గంపేట : జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామంలో ఆరో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరెన్నో కార్యక్రమాలు జన్మభూమి మా పూరు కార్యక్రమంలో పరిష్కారమవుతాయని అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు రేషన్ కార్డులు గృహ నిర్మాణాలు వ్యక్తిగత మరుగుదొడ్లు ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో ఈ జన్మభూమి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుడెలా రాణి తెలుగుదేశం పార్టీ నాయకులు అట్లూరి సాయిబాబు సీతారామచంద్ర వర్మ పాలచర్ల సూరిబాబు సత్యనారాయణ ముందు ఎర్ర బాబు తొట్టి పూడి నాగేశ్వరావు మండపాక పండు మండపాక అప్పన్న దొర అడపా తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను కలసిన దూలం





కోస్తాఎన్‌కౌంటర్, కైకలూరు : కైకలూరు నియోజకవర్గం వైస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి శ్రీ దూలం నాగేశ్వరరావు గారు ఈ రోజు ఇచ్ఛాపురంలో వైస్సార్ సీపీ అధినేత వైఎస్ జగనన్నను ప్రజా సంకల్ప పాదయాత్రలో కలిసారు, ఈ సందర్భంగా డిఎన్‌ఆర్‌మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలలో వెలుగులు నింపడానికి దాదాపు 340రోజులు, 3700కిలోమీటర్లు పైబడి పాదయాత్ర చేసిన ఏకైక నాయకుడు వైఎస్.జగనన్న మాత్రమే అని ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లికించే పాదయాత్ర అని అన్నారు, ఈ కార్యక్రమంలో దూలం వినయ్ కుమార్, దూలం ఫణి శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

రాజమండ్రి చేరుకున్న డిగ్నిటీ మార్చ్

- 24 రాష్ట్రాలు, 200జిల్లాలు 10 వేల కిలోమీటర్ల యాత్ర
- లైంగిక బాధితులపై ప్రజల్లో అవగాహన, మార్పుకోసమే
- రాజమండ్రిలోని భూమిక ఉమెన్స్ కలెక్టివ్ మద్దతు



కోస్తాఎన్ కౌంటర్, రాజమహేంద్రవరం : మహిళలు, చిన్నారులపై జరుగుతున్న వేధింపులకు వ్యతిరేకంగా చేస్తున్న డిగ్నిటీ మార్చ్ రాజమండ్రి కి చేరుకుంది. డిసెంబర్ 20 నుంచి ముంబై మీదుగా 24 రాష్ట్రాలు, 200 జిల్లాలు 10 వేల కిలోమీటర్ల ఈ యాత్ర ఫిబ్రవరి 22న ఢిల్లీ వరకు సాగనుంది. రాజమండ్రి లోని భూమిక ఉమెన్స్ కలెక్టివ్ సంస్థ ఈ పోరాటానికి మద్దతు తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కొండవీటి సత్యవతి మాట్లాడుతూ అత్యాచారానికి గురైన బాధితులను తమ గ్రామాల నుంచి వెలి వేస్తున్న ప్రజలు ఇంకా ఎక్కువ హింసకు చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా ఉండేందుకు ప్రజల్లో అవగాహన పెంచి బాధితులపై ప్రవృత్తిని మార్చేందుకు ఈ యాత్రను తల పెట్టామని తెలిపారు. న్యాయస్థానాలు పోలీసులు ప్రజా సంఘాలు ప్రభుత్వాలు బాధితులకు అండగా ఉండాలని వ్యక్తం చేశారు. షేమ్ టు సపోర్ట్ అనే నినాదంతో ముంబైలో మొదలైన ఈ యాత్రకు 5000 మంది బాధితులు, వారి కుటుంబ సభ్యులు, సొసైటీకి చెందిన అనేక మంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. యాత్ర ముగింపు ఫిబ్రవరి 22న ఢిల్లీలో జరిపే భారీ బహిరంగ సభ ద్వారా కార్యాచరణ జరుగుతుందని వెల్లడించారు. పాఠశాలలు, కళాశాలల్లో వేధింపులపై పై అవగాహన సమావేశాలు నిర్వహించడంతోపాటు లారీల ద్వారా సమాజంలో చైతన్యం తెస్తున్నామని వివరించారు. తమ ప్రయత్నానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు బాధిత మహిళలు కూడా పాల్గొని తమకు జరిగిన హింసను తెలిపి, తమ తోటి బాధిత సోదరీమణులను బయటకు వచ్చి మాట్లాడాలని కోరారు. ఇది న్యాయం కోసం చేసే పోరాటం అని, కోల్పోయిన గౌరవాన్ని తిరిగి పొందే ప్రయత్నం అని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు, పాఠశాలల్లో, కళాశాలలో స్త్రీలకు గౌరవం ఇవ్వాలని చెప్పాలని తెలిపారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





కోస్తాఎన్‌కౌంటర్, బిక్కవోలు : మండలంలోని పందలపాక గ్రామంలో ఆరవ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మహిళలకు పింఛన్లు అందచేసారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలకు అన్నప్రసానలు, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, బాల సంజీవని అందచేసారు. పందలపాక గ్రామంలో ఆరోవ విడత "జన్మభూమి – మా ఊరు" కార్యక్రమంలో భాగంగా "చందన్న భీమా" ద్వారా నామబత్తుల సత్తియ్య గారి కుటుంబానికి 30 వేల రూపాయల బాండ్లను లబ్ధిదారులకు అందచేసారు. అలాగే ఇళ్ళ పట్టాలను 6 గురు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ నాగేశ్వరరావు, అన్నవరం దేవస్థానం మెంబర్ దేవానందరెడ్డి, సొసైటీ అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ చిన్న బుజ్జి , గ్రామ శాఖ అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి, శేశిబాబు,ఎంపీటీసి విజయ భాస్కరెడ్డి, నారాయణ చౌదరీ, బీసీ సెల్ అధ్యక్షులు వీరారఘవ, ఎస్.ఎం.సి.చైర్మన్ రాజుబాబు ,జన్మభూమి కమిటీ సభ్యులు శ్రీనివాస చౌదరీ, నాగేశ్వరరావు, సూర్యనారా యణ, మండల టిడిపి గ్రామ నాయకులు,అధికారులు, పాల్గొన్నారు.

మోదీ సర్కార్ నిర్ణయంపై హర్షం



కోస్తాఎన్‌కౌంటర్, రావులపాలెం : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్ణయం పై హర్షం వ్యక్తం వ్యక్తం చేసిన భారతీయజనతా పార్టీ మండల ఇంఛార్జి గంగ్రోతు వీరగోవిందరరావు కోస్తా ఎన్ కౌంటర్ రావులపాలెం మండలం లోని ఈతకోట గ్రామంలో మంగళవారం నాడు ఆయన స్వగృహం వద్ద మాట్లాడుతూఅగ్రవర్ణం లోని పేదలకు పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న చారిత్రక నిర్ణయం హర్షణీయమని అన్నారు దేశంలో అన్ని రాష్ట్రాలోని అనేకమంది అగ్రవర్ణాల్లో పేదలు ఉన్నారని దేశవ్యాప్తంగా గుర్తించి వారికి పది శాతం రిజర్వేషన్లు సాహసపేతమైన నిర్ణయానికి కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపినందుకు మోదీ సర్కార్కు ధన్యవాదాలు తెలియజేశారు భారతదేశంలో అన్ని వర్గాలను ఆదుకునేది నరేంద్ర మోదీ ప్రభుత్వం అని పేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారని ఆర్థికంగా వెనకబడిన వారికి విద్యా ఉద్యోగాల్లో పది శాతం రిజర్వేషన్లు కల్పించిన మోదికి ధన్యవాదాలు తెలిపారు.

పంచాయతీ రాజ్ డైరీ ఆవిష్కరణ



కోస్తాఎన్‌కౌంటర్, కొత్తపేట : ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ 2019 డైరీ ని శాసనమండలి ఇన్చార్జి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం మంగళవారం నాడు ఆయన స్వగృహం నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి.వీరభద్రరావు,స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్యం రాంబాబు, డీఈ తాజుద్దీన్, కార్యవర్గ సభ్యులు జి.మధన్ మోహన్, ఎంఎస్ఎల్ సంధ్య,పి.విగ్నేశ్వర్రెడ్డి,సీహెచ్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కదం తొక్కిన కార్మికులు



కోస్తాఎన్‌కౌంటర్, అనపర్తి : వామపక్షాలు పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మె లో భాగంగా స్థానిక కార్మికులు కదం తొక్కారు. మంగళవారం స్థానిక ఐ. ఎల్. టి. డి. కార్మికులు ఫ్యాక్టరీ ఆవరణనుండి ర్యాలీ గా బయలు దేరి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గ్రామంలో పలు విధులు గుండా ర్యాలీ నిర్మావహించారు.అంగన్వాడి, ఆశ, మిడ్డే మీల్స్, వర్కర్స్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ లో పాల్గొన్నారు. దేవిచౌక్ సెంటలో మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మిసంఘం నాయకులు వీరాజు మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రెండు రోజులు వామపక్షాలు పిలుపు మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో బందు విజయవంతం ఐనది అన్నారు. కార్మికులకు కనిస వేతనం18వేలు ఇవ్వాలన్న డిమాండ్ తక్షణం నెరవేర్చలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ నాయకురాలు ఎన్. దుర్గంభా మాట్లాడుతూ పెంచిన జీతాలు తక్షణం చెలించాలని,సమాన పనికి సమాన జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ నాయకురాలు రాజకుమారి మాట్లాడుతూ ఆశలతో వెట్టి చాకరి చేస్తున్నారని, అర్హత ఉన్న ఆశలను ఏ. ఎన్. ఎం. ల గా తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎ. పి. పెడరేషన్ ఆఫ్ ఐ. ఎల్. టి. డి.వర్కర్స్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు వాసం శెట్టి వెంకట్రావు, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వీరస్వామి, ఏడుకొండలు ఉషారాణి, మానస, సుజాత, దేవ కృప రాణి, మణి, స్వర్ణ, నీలిమ అధిక సంఖ్యలో ఆశలు, అంగన్వాడీలు, మిడ్డే మీల్స్, ఐ ఎల్ టి డి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కార్మికుల రాస్తా రోకో





కోస్తా ఎన్ కౌంటర్, జీలుగుమిల్లి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై సిఐటీయూ ఆధ్వర్యంలో వివిధ రంగాల మహిళా కార్మికులు స్థానిక జాతీయ రహదారిపై పెద్దఎత్తున రాస్తారోకో చేపట్టారు. దీనిలో భాగంగా ప్రధాన కూడలిపై మానవహారం నిర్వహించి పలు నినాదాలు చేశారు. ఈ సందర్భగా సిఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పి.మంగరాజు మాట్లాడుతూ అన్నిరంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ కార్మికులు పర్మినెంట్ చేసి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస పనికి కనీస వేతనం నెలకు 18000 రూపాయల ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలును కోరారు. కార్మిక చట్టాల సవరణ ఆపి ఉన్న చట్టాలను పగడ్బంధీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రోడ్ ట్రాన్స్ పోర్ట్ విద్యుత్ చట్ట సవరణ బిల్లులను ఉపసంహారించు కోవాలని కోరారు. అసంఘటిత రంగ వ్యవసాయ కార్మికులకు సామాజిక భద్రత కల్పించి కనీస పెన్షన్ 6వేల రూపాయలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, సిఐటీయూ మండల కార్యదర్శి పూర్ణావతి, అంగన్వాడీ వర్కర్లు, ఆశ వర్కర్లు, మద్యాన భోజన కార్మికులు, పలు రంగాలు మహిళా కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

జడేరులో జన్మభూమి



కోస్తాఎన్ కౌంటర్, గంగవరం : గంగవరం మండలం జడేరు గ్రామంలో జన్మభూమి మా ఊరు గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాలు ప్రతి లబ్దిదారునికి అందే విధంగా ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఈ దేశంలోనే ఎన్టీఆర్ భరోసా పథకం కింద కొన్ని వేల కోట్ల రూపాయలు పేదలకు వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని ఎంపీపీ తీగల ప్రభ తెలిపారు. అలాగే మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చంద్రన్న బీమా ప్రపంచంలోనే నెంబర్‌వన్ పథకమని లబ్ధిదారులు అందరు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలన్నారు. జన్మభూమి – మా వూరు కార్యక్రమంలో భాగంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు, డ్వాక్రా మహిళలకు మూడు లక్షల రూపాయలు రివాల్వింగ్ ఫండ్, శిశు సంక్షేమ శాఖ ద్వారా బాలామృతం, గిరి గోరుముద్దలు, గర్భిణులకు బాల సంజీవని, సీమంతాలు నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమంలో మెడికల్ క్యాంపు వైద్య ఆరోగ్య శాఖ వారు అలాగే పశు సంవర్ధక శాఖ వారు పశువుల కోసం ప్రత్యేకంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. అరుదైన లబ్ధిదారులు రేషన్ కార్డులు కావాలని దరఖాస్తు చేశారు. అలాగే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంజూరు చేయాలని దరఖాస్తులు చేసుకున్నారు. కొండపోడు పక్కన పట్టాలు ఇప్పించాలని, ఎన్టీఆర్ జలసిరి కింద బోర్లు వేయించాలని, భూమి పట్టాలు మార్పిడి చేయాలని, కుల దృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని, ఎన్టీఆర్ గృహకల్ప కింద ఇళ్లు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు.

ఉండి నియోజక వర్గా ఆదర్శంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళిక : ఎమ్మెల్యే శివరామరాజు





కోస్తా ఎన్ కౌంటర్ ఆకివీడు: జన్మ భూమి మావూరు కార్యా క్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందుతున్నాయా అని తెలుసుకునేందుకు అవకాశం వుంటుంది అని ఉండి ఎమ్మెల్యే వేటు కూరి వెంకట శివ రామ రాజు అన్నారు. మంగళవారం ఆకివీడు మండలం అయి భీమవరం గ్రామంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యా క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన 17 పెన్షన్లు, గర్భిణీలకు సిమంతాలు,10 వ తరగతి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. రాష్ట్రంలో ఉండి నియోజక వర్గం ఆదర్శంగా తీర్చి దిద్దు తామని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు మంజూరు చేసింది అన్నారు. అయి భీమవరం గ్రామంలో కొంచెమ్ మంచి నీటి సమస్య తప్పించి ఏటువంటి సమస్యలు లేవన్నారు. కార్యా క్రమంలో ఆకివీడు ఏ ఎం సీ చైర్మన్ మోటుపల్లి రామ వర ప్రసాద్, ఎంపిడిఓ ప్రభాకర్, ఎంపీపీ వాణి, వైస్ ఎంపీపీ రామారావు, ఎం అర్ ఓ నాగార్జున రెడ్డి, రూరల్ సీ ఐ సునీల్, ఎస్ ఐ సుధాకర రెడ్డి, కనుమురు ఆనంద వర్మ, కనుమూరి తాసెల్ రాజు, ఏ ఈ వర్మ, డా: కేళ్ళ భార్గవి సత్య, విలేఖరి రాజు, మాజీ సర్పంచి కనుమూరి రామకృష్ణం రాజు, ఏ ఓ నిమ్మల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శారద, ఇందిరా, పెద్దిరాజు, చిట్టి, కరెంట్ ఏ ఇ శ్రీనివాస్, ఏ డీ ఇ రాజ గోపాల్ చౌదరీ, ఇతర శాఖల అధికారులు ప్రజాప్రతినిధుల పాల్గొన్నారు.

రాష్ట్రంలో అన్ని పాడి పశువులకు భీమా సౌకర్యం

పాడి పశు మరణాల వలన కలిగే నష్టల నుండి పాడి పశు రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పశు వుల భీమా సౌకర్యం కల్పించింది అని ఉండి ఎమ్మెల్యే శివరామరాజు చెప్పారు. అయి భీమవరం గ్రామంలో జన్మ భూమి సందర్భంగా పాడి పశు వులకు (ట్యాగ్), లు వేశారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ కేళ్ల భార్గవి సత్య మాట్లాడుతూ ప్రభుత్వం పాడి రైతులకు కల్పించే సౌకర్యాలు వివరాంచారు. డా: భార్గవి మాట్లాడుతూ ప్రభుత్వం పశు వుల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారనీ, ప్రభుత్వం రైతుకు పశు గ్రాస భద్రత ద్వారా కిలో రూపాయికి పచ్చి మేత,3 రూబీ ఎండు మేత,4 రూబీ లకు పశు దాణా, కిలో 2 రూ లకు సైలేజి, అందిస్తుంది అన్నారు. అంతే కాకుండా చిన్న జీవాల అభివృద్ధి, కోళ్ల పరిశ్రమ అభివృద్ధికి, గోకులం, మినీ గోకులం, పశు వులకు వసతి, పాడి పశు వుల పంపిణీ, పాడి పశు వుల ఇన్సూరెన్స్, వంటి అనేక సౌకర్యాలు కల్పించడం జరిగింది అన్నారు. జన్మ భూమి సందర్భంగా పశు వైద్య శిబిరాలు, గర్భ కొస వ్యాధుల చికిత్స, పశు వ్యాధుల నివారణ చర్యలు, పశు యాజమాన్యంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని డా: భార్గవి తెలిపారు. కార్యా క్రమంలో ఏ ఎం సీ చైర్మన్ మోటుపల్లి రామ వర ప్రసాద్, కనుమూరి ఆనంద వర్మ, తస్సేల్ రాజు, రైతులు పాల్గొన్నారు.

పెడపర్తిలో జన్మభూమి



కోస్తాఎన్‌కౌంటర్, అనపర్తి ప్రతినిధి : పెడపర్తి గ్రామం లో ఆరోవ విడత "జన్మ భూమి – మా ఊరు" కార్య క్రమంలో భాగంగా "చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటరామారెడ్డి, కుతుకులూరు పిహెచ్‌సి చైర్మన్ అచ్చిరెడ్డి, ఎంపీటీసీ శ్రీలక్ష్మి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పితాని శ్రీను , జన్మభూమి కమిటీ సభ్యులు రత్నకుమారి, శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, ,గ్రామ శాఖ అధ్యక్షులు కొండారెడ్డి, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చెంచిరాజు, అధికారులు, మండల,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

చెరువులో చేపపిల్లల విడుదల



కోస్తాఎన్‌కౌంటర్, ఏలేశ్వరం : తిమ్మరాజు చెరువులో చేప పిల్లలను ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు విడుదల చేసా రు. స్థానిక తిమ్మారాజు చెరువులు ముత్స్య కారుల జీవన ఆధారమైన సుమారు 80వేల చెప్ప పిల్లలను మంగళవారం తిమ్మరాజు చెరువులోకి విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సుబ్బారావు మాట్లాడుతూ ముత్స్య కారుల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఈమధ్య సబ్సిడీపై ముత్స్య శాఖ లబ్ధిదారులకు సైకిళ్ళు, వేన్ లు ముఖ్యమంత్రి చేతుల మీదగా అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీష్ అధికారులు రామకృష్ణ, సునీత, ఎడిఎన్ శ్రీనివాస్, టీడీపీ నాయకులు పైల సుభాష్ చంద్ర బోస్, తదితరులు పాల్గొన్నారు.

గుట్కా విక్రేతల అరెస్టు



కోస్తా ఎన్ కౌంటర్, కొత్త పేట : కొత్తపేట మారుతి సెంటర్లో సోమవారం రాత్రి పలు గుట్కా షాపుల లో ఎస్.ఐ పి.దొరరాజు తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనికీలు నిర్వహించారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న గుట్కాను స్వాధీనం చేసుకున్నారు.వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు.

జగ్గంపేట ఎస్ఐగా రామకృష్ణ



కోస్తాఎన్‌కౌంటర్, జగ్గంపేట : ఎస్సైగా టి రామకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జగ్గంపేట సి ఐ వై రాంబాబు ను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈయన కాకినాడ నుంచి బదిలీపై జగ్గంపేట వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన .ఏసుబాబు కాకినాడ కు వెళ్లారు. ఈ సందర్భంగా జగ్గంపేట మండలంలోని ప్రజా ప్రతినిధులు, వర్తక సంఘం వారు, పోలీసు సిబ్బంది ఎస్సై ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వైసిపి నాయకుల బైక్ ర్యాలీ



కోస్తా ఎన్‌కౌటర్, వేలేరుపాడు : ఉత్సాహంతో యువత, చేరికల నడుమ బాలరాజు ర్యాలీ వేలేరుపాడులో సోమవారం చోటుచేసుకుంది. మండల అధ్యక్షుడు కేసాగని శ్రీనివాసరావు సమక్షంలో యువత తో బారి ర్యాలీగా వైఎస్సార్ పార్టీ శ్రేణులు నిర్వహించారు. బైక్ ర్యాలీ తో యువకులు తెల్లం బాలరాజుకు స్వాగతం పలకడం గమనార్హం.మండలంలో 100 కుటుం బాలు బాలరాజు సమక్షంలో పార్టీలో చేరారు.బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని,పథకాలు ప్రచారానికే తప్ప అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాలని జగన్ 3650 కిలోమీటర్లు పైగా పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తీర్చటానికి మీ ముందుకు వచ్చారని కొనియాడారు. పోలవరం నిర్వాసితుల పట్ల పూర్తి అవగాహన జగన్ కు ఉందని,వారికి పూర్తి న్యాయం చేస్తామని తెలిపారు.బారి ర్యాలీగా మేడిపల్లి నుండి రుద్రంకోట వేలేరుపాడు 30 కిలోమీటర్ల మేర జరిగినది.

ఓటమి భయంతోనే బిజెపి నాయకులపై దాడులు



కోస్తాఎన్‌కౌంటర్, అమలాపురం : ఓటమి భయంతోనే బి.జె.పి.రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారణ ఇంటిపై తెలుగుదేశం గుండాలు దాడిచేసారని బి.జె.పి రాష్ట్ర కార్యవర్గసభ్యులు జంగా రాజేంద్రకుమార్,ఒ.బి.సి కార్యవర్గ సభ్యులు కాటా బాలయ్య, అరవింద్, దేవాదుల సూర్యనారాయణలు సమ యుక్తంగా ఓకప్రకటనలో తెలిపారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రనికి ఇచ్చిన నిదులపై స్వేత పత్రం విడుదల చేయాలని జంగా డిమాండ్ చేసారు.రాష్ట్ర అభివృద్ధి పేరుతో తెచ్చుకున్న నిదులను టిడిపి నాయకులు కామీషన్ పేరుతో తమ ఆస్తుల అభివృద్ధిచేసుకున్నారని దుయ్యపట్టారు.బి.జె.పి అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ సూటిగా ప్రశ్నించటంతో టిడిపి గూండాలు ఆయన ఇంటిపై దాడిచేసారన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తూర్పుగోదావరి జిల్లా కాకినాడ పర్యటనలో వినతిపత్రం ఇవ్వడానికి వెళ్ళిన బిజెపి నాయకులను,కార్యకర్తలను" మీమ్ము ఫినిష్" చేస్తామనడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు.బిజెపి నాయకులపై కాని కార్యకర్తలపై గాని దాడులు, అరెస్టులు జరిగితే ఊరుకునేదిలేదని ప్రజలే బుద్ధి చెప్పుతారని రాజేంద్రకుమార్ హెచ్చరించారు.

మోడీ తీసుకున్న నిర్ణయం చారిత్రక నిర్ణయం



కోస్తాఎన్‌కౌంటర్, కడియం : దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశప్రజలకు అగ్రవర్ణ వర్గం నిరుపేద ప్రజానీకానికి విద్య, ఉద్యోగం వంటి వాటిలో పది శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం ఇటువంటి నిర్ణయం తీసుకున్న నరేంద్ర మోడీకి అగ్రవర్ణ కులాలన్నీ తమ జీవితాంతం రుణపడి ఉంటారని కడియం మండలం కాపు ఐక్య వేదిక నాయకులు నరేంద్ర మోడీ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా అగ్రవర్ణ చెందిన వివిధ పార్టీ నాయకులు పాల్గొని నరేంద్ర మోడీ నిర్ణయాన్ని స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కడియం మండలం మాధవరాయుడు పాలెం అన్నం దేవుల విజయ చంటి, వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు(బాబు) మండల కాపు నాయకులు గట్టి నరసయ్య, పాఠం శెట్టి రవి, ఆదిమూలం సాయిబాబు, కళ్యాణం సూరిబాబు, అడపా సుబ్రహ్మణ్యం, రాష్ట్ర బిజెపి జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు ఆకుల శ్రీధర్, బీజేపీ జిల్లా కార్యదర్శి గుర్రాల రామ్మోహన్, మర్రి సుబ్రహ్మణ్యం, పోలిశెట్టి సత్తిబాబు, తాతబ్బాయి తెలుగుదేశం నాయకుడు కొత్తూరి బాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా స్వామి వార్లకు

లక్ష తులసి పూజ

కోస్తా ఎన్‌కౌంటర్, కపిలేశ్వరపురం : మండల పరిధి కోరుమిల్లి గ్రామంలో వేంచేసిన శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్లకు మంగళవారం ఘనంగా లక్ష తులసి పూజ నిర్వహించారు. ధనుర్మాసం పురస్కరించుకొని ధర్మకర్తల మండలి, గ్రామ ప్రజల సహకారం తో ఆలయ అర్చకులు ఖండవల్లి పెరుమాళ్ళ ఆచార్యులు అర్చకత్వంలో ఋత్విక్కులు స్వామి వార్లకు పుణ్యహ వచనం, పంచామృత మండపారాధన, అగ్ని ప్రతిష్టాపన, తులసి దళాలతో విశేష పూజ, మహాపూర్ణాహుతి, సహస్రదీపాలంకరణ సేవ, మొదలగు పూజా కార్యక్రమాలు దంపతులచే నిర్వహించారు. కార్యక్రమంలో జనార్ధన స్వామి ఆలయ చైర్మెన్ ఎలుగుబంటి వెంకటేశ్వరరావు, లక్ష్మి నరసింహ స్వామి ఆలయ చైర్మన్ గంగు మల్ల వీర్రాజు, ధర్మకర్తల మండలి సభ్యులు తో పాటు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

తెలగ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం : తెలగసంక్షేమ సంఘం 2019 క్యాలెండర్‌ను సంఘ అధ్యక్షులు రొక్కం అప్పారావు ఆధ్వర్యంలో గణేష్‌చౌక్ సెంటర్‌వద్దగల సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కటికి కుమారస్వామి, గౌరవసలహాదారులు సిరిగిరి వెంకటరావు, బొంకా వరహాలరావు, కార్యదర్శి యర్నాగుల ప్రసాదరావు, ఉపాధ్యక్షులు యర్నాగుల రాము, లాలిశెట్టి రామశంకరరావు, నాళ్ల సుదర్శనరావు, నాళం వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రొక్కం రత్నాకరరావు పాల్గొన్నారు.

పేదల సంతోషమే సీఎం చంద్రబాబు ఆకాంక్ష

చీడిగలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే

కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : పేద ప్రజలు సంతోషమే సీఎం చంద్రబాబు ఆకాంక్షని రూరల్ ఎమెల్యే పిల్లి అనంతలక్ష్మి అన్నారు. మంగళవారం కాకినాడ రూరల్ మండలం చీడిగ గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం పంచాయతీ ప్రత్యేక అధికారి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లుగా ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను నెరవేరుస్తూ వస్తున్నామన్నారు.అలాగే





ప్రధానమంత్రి మోడీ తీసుకున్న అగ్రవర్ణాలకు పది శాతం రిజర్వేషన్ అభినందనీయమన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం తో సంబంధాలు లేకపోయినా పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం చేసిన తీరును సీఎం చంద్రబాబు స్వాగతించారు అన్నారు. గతంలో రిజర్వేషన్ పై కేంద్ర ప్రభుత్వానికి లేఖ పంపితే 50 శాతం రిజర్వేషన్ మించి అవ్వదు అన్న మోడీ ఇప్పుడు 10 శాతం రిజర్వేషన్ పెంచి 60 శాతానికి ఎలా తీసుకెళ్ళారో అది ప్రజలు ఒకసారి ఆలోచన చేయాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అనేక రంగాల్లో చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారని రాష్ట్ర అభివృద్ధి ఒక టిడిపి తోనే సాధ్యమవుతుందని అని పేర్కొన్నారు.



అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గీసాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గర్భిణీలకు ఎమ్మెల్యే చేతులమీదుగా ఘనంగా సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, ఎమ్మార్వో సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి భాస్కర రావు, మాజీ సర్పంచ్ పితాని అప్పన్న, వివిధ శాఖల అధికారులు,పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కావాలి

- ఏ పార్టీ అంగీకరిస్తే వారికే మా మద్దతు
- ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జి మందా

కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం : ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించేందుకు ఏ పార్టీ అంగీకరిస్తే వారికే తమ మద్దతు ఉంటుందని ఎంఆర్పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా ఇన్చార్జి మందా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి మందక ృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణకు పోరాటం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని తెలిపారు. కానీ ఎటువంటి పోరాటాలు లేకుండా ఓబీసీలకు 10 శాతం రిజర్వేషన్లు మాత్రం కల్పించాలన్నారు. కేంద్రం యొక్క ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం కానీ మాకు కావలసిన ఎస్ సి వర్గీకరణ చేయనందుకు చింతిస్తున్నాం. ఇన్ని సంవత్సరాల ప్రజాస్వామ్య, గాంధేయమార్గంలో చేస్తున్న పోరాటానికి విలువ కూడా ఇవ్వనందున ఫిబ్రవరి 19న మాదిగల విశ్వరూప మహాసభ జరుపుతున్నామన్నారు. అమరావతిలో 10 లక్షల మాదిగల తో ఈ సభను నిర్వహిస్తున్నామన్నారు. ఆ సభను విజయవంతం చేసేందుకు జనవరి 10,11 న ఒంగోలు, కొత్తపట్నంలలో ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నామని, అందుకు జిల్లా, డివిజన్, మండల, గ్రామ నాయకులు అందరూ హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రఘు, గౌరవ అధ్యక్షులు వైరాల అప్పారావు, మాజీ జిల్లా అధ్యక్షులు ముమ్మిడివరం చిన సుబ్బారావు, అనంత వరపు గాంధీ, నరేష్, బుద్ధాల కుమార్, స్టాలిన్, బాపిరాజు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

డిఎన్నార్ జోరు వైసిపి హోరు

- క్రైకలూరులో సంఘీభావ బైక్‌ర్యాలీలు విజయవంతం
- నాలుగు మండలాల్లోనూ ప్రజల నుండి విశేష స్పందన
- నియోజకవర్గంలో వైసిపి బలానికి ఇది సంకేతమంటున్న వైసిపి శ్రేణులు
- జగన్ సిఎం.. దూలం ఎమ్మెల్యే కావడం ఖాయమంటూ కార్యకర్తల ధీమా



కోస్తాఎన్‌కౌంటర్, కైకలూరు : వైయస్ జగన్ తలపెట్టిన ప్రజాసంకల్ప యాత్ర ఈ నెల 9న విజయవంతంగా ముగియనున్న నేపద్యంలో జగన్ సాహోసపేత పాద యాత్రకు మద్దతుగా కైకలూరు నియోజకవర్గంలో డిఎన్నార్ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీలు కైకలూరులో రాజకీయంగా పెద్ద చర్చకు దారి తీసాయి. నియోజకవర్గంలో దూలం నాగేశ్వరరావు వ్యక్తిగతంగా ఇంత పట్టు సాధించారా అన్న ప్రశ్నలు రాజకీయంగా లేవనెత్తేలా బైక్ ర్యాలీలో భారీగా కార్యకర్తలు పాల్గొవడంతో పాటు బైక్ ర్యాలీలు చూడడానికి ఆయా గ్రామాల ప్రజలు భారీగా తరలిరావడంతో నియోజకవర్గంలో దూలం జోరుకు అద్దం పడుతున్నట్లు కనిపిస్తోంది. వ్యక్తిగతంగా దూలం నాగేశ్వరరావు గత 10 ఏళ్ళల్లో క్షేత్రస్దాయిలో బలమైన నాయకుడిగా ప్రజల్లో ఉన్న విశేషమైన ఆధారణకు సంఘీభావ యాత్ర నిదర్శనంగా నిలుస్తుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. నియోజకవర్గంలో డిఎన్నార్ జోరుతో వైయస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ తన ప్రభావాన్ని హోరెత్తించడం ఖాయమంటూ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ఎన్నికల ప్రచారాన్ని తలపించేలా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో దాదాపు 100కు పైగా గ్రామాల్లో నాలుగు రోజులు పాటు ఈ ర్యాలీలు జరగడంతో వైసిపి కార్యకర్తలు మంచి జోష్ మీద ఉన్నట్లు కనిపిస్తోంద. గ్రామాల్లో వైసిపి ఎంత బలంగా ఉందో ఈ ర్యాలీలు చూస్తే అవగతమవుతుందంటూ పలువురు రాజకీయ వేత్తలు పేర్కొనడం ఇప్పుడు చర్చనీయంశం అయింది. 2019లో దూలం గెలుపు నల్లేరుపై నడకే అనడానికి గ్రామాల్లో వైసిపి కార్యకర్తలు జోరు చూస్తేనే అర్దమవుతున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో డిఎన్నార్ పట్టుకు "జగన్" మానీయా తోడవుతుండటం తో వచ్చే ఎన్నికల్లో గెలుపై వైసిపి శ్రేణుల్లో తిరుగులేని ధీమా వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి కేంద్ర కార్యలయం నుంచి వచ్చే సూచనలు, సలహాలను పాటించడంలో, కార్యకర్తలను ముందుండి నడిపించటంలో దూలం తన ప్రత్యేకతను నిరూపించుకుంటున్నట్లు వైసిపి కార్యకర్తలో సంతోషం వ్యక్తమవుతోంది. ప్రతీ కార్యక్రమానికి కార్యకర్తలందరికీ వ్యక్తిగతంగా సమాచారం అందిచడంతోపాటు వారి నుంచి పలు అంశాలపై సూచనలు, సలహాలు స్వీకరిస్తుండటంతో నియోజకవర్గంలో దూలం నాయకత్వంపై ఆ పార్టీ కార్యకర్తలలో విశ్వాసం పెరుగుతున్నట్లు తెలుస్తోంది. కార్యకర్తలతో స్నేహపూర్వకంగా మెలగడం, వారిపట్ల ఆప్యాయతగా దూలం వ్యవహరిస్తుడటంతో దూలంను ఎమ్మెల్యే చేయడమే లక్ష్యమని ఆ పార్టీ కార్యకర్తలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తుండటంతో వచ్చే ఎన్నికల్లో దూలం జోరుకు, వైసిపి హోరుకు తిరుగే ఉండదని రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ఇదిలా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరిచేలా వైయస్ఆర్‌కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం పెరుగుతుండటంతో రాష్ట్రంలో జగన్ సిఎం, కైకలూరు నియోజకవర్గంలో డిఎన్నార్ ఎమ్మెల్యేగా ఎన్నికకావడం ఖాయమంటూ వైసిపి వర్గాల్లో ధీమా వ్యక్తమవుతుంది. కాగా జగన్ పాద






యాత్రకు ముగింపుకు సంఘీబావంగా చేపట్టిన బైక్ ర్యాలీలో స్దానికంగా ఉన్న రాష్ట్రస్దాయి నాయుకులు వాసుపల్లి యోనా, బొడ్డు నోబుల్, దాసరి అబ్రహం లింకన్, పోసిన పాపారావు గౌడ్, మహ్మద్ జహీర్, షేక్ రఫీ, బందా నారాయణ, నిమ్మల సాయి, నిమ్మగడ్డ భిక్షలు, సోమల శ్యామ్, మేక భోగేశ్వరరావు, ముంగర నరసింహారావు తదితరులు అందరూ పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతానికి కృషి చేసారు. బైక్ ర్యాలీల ముగింపు కార్యక్రమానికి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోటగిరి శ్రీధర్ విచ్చేసి ర్యాలీలో పాల్గొని కార్యకర్తల్లో జోష్ నింపారు. ఈ సందర్బంగా దూలం, శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే వరకు సైనికుల్లా కార్యకర్తలందరూ పోరాడుతూనే ఉండాలని పిలుపినుచ్చారు. దుర్మార్గపు టిడిపి పాలనను బంగాళాఖాతంలో కలిపేసేందుకు ప్రజలందరూ సిద్దంగా ఉన్నారని అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఇడుపులపాయ నుంచి ఇచ్చాపురం వరకూ సుధీర్ఘ పాదయాత్ర చేసిన వైయస్ జగన్ ప్రజా ఆశీస్సులతో త్వరలో సిఎం సింహాసనం అధిష్టించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేసారు.

పందెం కోడికి.. పచ్చ జెండా ఊపేనా?

- నియంత్రణకు పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తున్న పోలీసులు - ఆట కోసం పందెం రాయుళ్ల ఎదురుచూపు

కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : తెలుగు వారికి అత్యంత ముఖ్యమైన సంక్రాంతి పండుగ సంబరాలు దగ్గరపడ్డాయి. సంక్రాంతి వేడుకల్లో ముఖ్య భూమిక పోషించే కోడి పందాల నిర్వహణ అంశంలో కాస్త అటు ఇటూగా ఉన్నప్పటికీ, సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేసే ముగ్గుల పోటీలు, పతంగుల ఎగరేయడం వంటి వాటిలో మాత్రం అందరూ ఉత్సహంగా పాల్గొంటారు. సంక్రాంతి వేడుకల్లో ప్రముఖంగా రూరల్ పరిధిలో నిర్వహించే కోడి పందాల్లో పాల్గొనటంతో పాటు చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వస్తుంటారు. అయితే ఈ ఏడాది కోడి పందాల నిర్వహణపై అంక్షలు ఉన్న నేపథ్యంలో జిల్లాల్లో ప్రస్తుతం కోడి పందాలే హాట్‌టాపిక్‌గా నడుస్తోంది. అయితే స్థానిక ప్రజాప్రతినిధులు కోడి పందాలు జరగకుండా ఆపితే తెలుగు ప్రజల మనోభావాలు దెబ్బతిని ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగులుతుంది ఏమో అని సంసిద్ధం లో పడ్డారు. ఒకవేళ ప్రజాప్రతినిధులు కోడిపందాలు జరిగేందుకు సన్నాహాలు సిద్ధం చేసిన వాటిని నియంత్రించేందుకు అదే స్థాయిలో పోలీసులు రంగం సిద్ధం చేశారు. ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసిన పోలీసులు, పందెం నిర్వహించే ప్రాంతాల్లో పోలీసు పహారా, పికెటింగ్‌ను ఏర్పాటు చేయడంతో పాటు పలు



ప్రాంతాల్లో 144 సెక్షన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వీటితో పాటు ప్రత్యేక నిఘా నేత్రాలను ఏర్పాటు చేసిన పోలీసులు పందాలను పూర్తి స్థాయిలో అడ్డుకునే యోచనలో ఉన్నారు.

అవగాహన సదస్సులు..

ఇప్పటికే కాకినాడ రూరల్ మండలంలో ఎస్పీ విశాల్ గున్నీ ఆదేశాల మేరకు డిఎస్ పి రవి వర్మ ఆధ్వర్యంలో ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పలు గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా ఎస్ ఐ విజయ శంకర్ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే మైక్ సెట్స్ ద్వారా గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు.

పోలీసులు, అధికారులు తనిఖీలు..

గతంలో జరిగిన కోడిపందాలు ప్రదేశాలను అధికారులు, పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం కాకినాడ రూరల్ మండలం చీడిగ గ్రామంలో రూరల్ ఎమ్మార్వో సుబ్రహ్మణ్యం ఇంద్రపాలెం ఎస్సై విజయ శంకర్ తో కలిసి గతంలో జరిగిన కోడిపందాలు ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో పికెట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరుపుకోదని అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎవరైనా కోడి పందాలకు, జూదముకు ప్రోత్సహించిన, ఆడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.







ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలు అర్ధరహితం

- బహిరంగ చర్చకు సిద్ధం - దొడ్డిగుంట వైసిపి నాయకులు



కోస్తాఎన్‌కౌంటర్, రంగంపేట : అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దొడ్డిగుంట జన్మభూమి సభలో మాట్లాడుతూ వైసిపి నాయకులు అభివృద్ధి పనులు అడ్డుకున్నారని వైసిపి నాయకులపై చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని రంగంపేట మండలం వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల కార్యదర్శి కొండేపూడి దావీదు అన్నారు రంగంపేట మండలం దొడ్డిగుంట గ్రామంలో గ్రామ వైసీపీ నాయ కులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ దొడ్డిగుంటలో నీరు చెట్టు పథకంలో చెరువు తవ్వుతుంటే వైయస్సార్ సిపి నాయకులు అడ్డుకున్నారని పంచాయితీ సర్పంచ్ మల్లెల వీరరాఘవమ్మ అభివృద్ధి పనులకు సహకరించలేదని, అనపర్తి నియోజకవర్గం వైయస్సార్సీపి ఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డిచెరువు పనులు చేస్తున్న కాంట్రాక్టర్ నుండి 15 లక్షలు డిమాండ్ చేశారని, అందుకే కాంట్రాక్టర్ బెదిరిపోయిపనులు మానివేశారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించడం అర్ధరహితమని, అక్కడ చెరువు తవ్వి నిబంధనలకు వ్యతిరేకంగా వచ్చిన మట్టిని ఇటుక బట్టీలకు అక్రమంగా తరలించి టిడిపి నాయకులు సొమ్ము చేసుకుంటుంటే అది తెలిసిన మీరు కూడా చోద్యం చూస్తూ ఉంటే మీరు మీ నాయకులు అవినీతిని అడ్డుకున్నాము తప్పా, చెరువు అభివ ృద్ధి పనులను అడ్డుకోలేదని అక్కడ చెరువు అభివ ృద్ధి కాక అవినీతి జరుగుతుంది కాబట్టి మీరు అధికారంలో ఉండి కూడా ఆ ఆ కాంట్రాక్టర్తో పనులు పూర్తి చేయించలేక శాసన సభ్యులుగా మీరు విఫలం అయ్యి ఆ నింద వైసీపీ నాయకుల పై మీరు తోస్తున్నారని మీకులా మా నాయకుడు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అక్రమ వసూళ్లకు పాల్పడే అవసరం లేదని, శాసన సభ్యునిగా మీరు ఎన్నికైన నాటినుండి నియోజకవర్గ పరిధిలో పండగలకు పబ్బాలకు వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవడానికి కూడా మీకు మామూలు ఇస్తేనే గాని అధికారులు అనుమతి ఇవ్వని పరిస్థితిని మీరు కల్పించిన విషయం నియోజకవర్గ ప్రజలకు తెలుసని, పచ్చచొక్కా ల మాటున నియోజక వర్గాన్ని అడ్డంగా దోచుకుతింటున్న మీకు మీ నాయకులకు అందరూ దొంగలేలా కనపడతారని ఇది నియోజకవర్గ ప్రజల దౌర్భాగ్యం అని ,దొడ్డిగుంట గ్రామపంచాయతీ మల్లెల వీరరాఘవమ్మ గ్రామ అభివ ృద్ధికి సహకరించ లేదు అని శాసనసభ్యులు నల్లమిల్లి రామక ృష్ణారెడ్డి వ్యాఖ్యానించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని , పంచాయితీ ప్రతి అభివ ృద్ధి పనికి సహకరించిందని, ఏ అభివ ృద్ధి పనులకు సహకరించలేదో మీరు మీ నాయకులు స్పష్టం చేయాలని, ఈ విషయంపై శాసనసభ్యుడిగా మీరు కానీ లేదా మీ టిడిపి నాయకులు కానీ వస్తే గ్రామములో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని వీరు శాసనసభ్యుడు రామకృష్ణా రెడ్డికి సవాల్ విసిరారు. వైఎస్సార్సీపీకి నియోజకవర్గంలో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక స్థానిక ఎమ్మెల్యే చౌకబారు విమర్శలు దిగజారుతున్నాయని అన్నారు ఈ సమావేశంలో గ్రామ పార్టీ కార్యదర్శి వెలమర్తి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు తోట వీరభద్ర రావు, అడబాల సత్య నారాయణ లు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **Jillella Kaladhara Babu**, Published at D.No. 4-15 Subbaraopeta, Rajahmundry, PIN CODE :533103, East Godavari District, Andhra Pradesh and Printed at Neo Press D.No.6-84, Saibaba Puntha Road, Hukumpet, Rajahmundry, PIN CODE :533103, East Godavari District. Andhra Pradesh. Editor : **Jillella Kaladhara Babu**, RNI No. 74435/2016. Ph. 8919754345. Email : costaencounter@gmail.com. AP POSTAL H/RMY/101/2018-20